క్లుప్తంగా

హరే రామ సంకీర్తన ప్రారంభం



రామాలయంలో హరే రామ సంకీర్తన చేస్తున్న భజన బృందం

పద్మనాభం: శ్రీరామ నవమిని పురస్కరించుకుని మండలంలోని పెంట రామాలయంలో ఎనిమిది రోజులు నిర్వహించనున్న హరే రామ సంకీర్తన బుధవారం నుంచి ప్రారంభమైంది. 24 గ్రామాలకు చెందిన భజన బృందాలు ఈ నెల 17 వరకు సంకీర్తన చేస్తారు. ఈ నెల 17న నిర్వహించనున్న సీతారాముల కల్యాణంతో కార్యక్రమం ముగుస్తుంది.

హుండీల ఆదాయం రూ.10.69 లక్షలు



హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

భీమునిపట్నం: భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి హుండీల ద్వారా రూ.10.69 లక్షల ఆదాయం వచ్చింది. బుధవారం ఆలయం వద్ద కార్యనిర్వాహక అధికారి బొంగరాల మురళీమోహన్ పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల సమక్షంలో హుండీల్లోని నగదు లెక్కించారు. గత నాలుగు రోజులుగా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గిడితూరి శ్రీనివాసరావు, పెద్దలు మైలిపల్లి షణ్ముఖరావు, కదిరి జగన్నాథం, మైలిపల్లి లక్ష్మణరావు, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

36 మంది వలంటీర్లు రాజీనామా



ఎంపీడీవో కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలతో కృష్ణాపురం వలంటీర్లు

పద్మనాభం : మండలంలోని మూడు సచివాలయాలకు చెందిన 36 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. బి.ఆర్.తాళ్లవలస 23 మంది, కృష్ణాపురం 12, నేరెళ్లవలసలో ఒకరు రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో బి.శైలజకు అందజేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

మధురవాడ : ఏపీ ట్రాన్స్‌కో మధురవాడ విద్యుత్ సబ్ స్టేషన్ 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ, మరమ్మతులు చేపట్టనున్న కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్‌వీఎస్ రామమూర్తి చెప్పారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు మధురవాడ మెయిన్ రోడ్డు, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్‌నగర్, సంపత్‌నగర్, ఉజ్వల హాస్పిటల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని రామమూర్తి కోరారు.

శత శాతం ఉత్తీర్ణత

తగరపువలస: గత నెలలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లోయర్ గ్రేడ్ టైప్ పరీక్షల్లో తమ విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారని లక్ష్మి టైప్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బల్లా వెంకటరావు తెలిపారు. చిట్టివలసలో బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక ఇన్‌స్టిట్యూట్ తమదని, 11 మంది పరీక్షలకు హాజరైతే అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

- భీమిలి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు



ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో భీమిలి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు

తగరపువలస : వైఎస్సార్‌సీపీ తరఫున భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి విజయం కోసం పనిచేస్తామని భీమిలి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. బుధవారం భీమిలిలో ఎమ్మెల్యేతో సమావేశమైన వీరు మాట్లాడుతూ 2019లో ఎవరి ప్రమేయం లేకుండా కేవలం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకుల కష్టంతోనే రాష్ట్రంలో, తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్ చొరవతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధికంగా సంక్షేమ పథకాల కోసం నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లు, అభివృద్ధి కోసం మరో రూ.2500 కోట్లు ఖర్చు చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలతా స్వచ్ఛందంగా భీమిలిలో వైఎస్సార్‌సీపీ పతాకాన్ని మళ్లీ ఎగురవేయడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. భీమిలిలో, రాష్ట్రంలో పార్టీ విజయపతాకం ఎగురవేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు దాట్ల పెదబాబు, ఎలమంచిలి సూర్యనారాయణ, బోని బంగారునాయుడు, గాడు శ్రీను, సరగడ రఘునాథ రెడ్డి, కేపీ సత్యనారాయణ, చెల్లూరి పైడప్పడు, లచ్చుబుగత జగదీశ్వరరావు, మజ్జి సూరినాయుడు, సమ్మిడి శ్రీనివాసరావు, పాట్నూరు చంద్రశేఖర్, బోని సన్నిబాబు, బోని శ్రీను, సరగడ రాంబాబు, మద్దిల వెంకటరమణ, పల్లా సన్యాసిరావు, మేరుగు ఎల్లాజీ, కొల్లి కోటిరెడ్డి, బొడ్డు దుర్గారావు, కరుభుక్త అప్పలనారాయణ, ముద్దాడ సూరప్పడు, తోట ఎల్లారావు, గిడిజాల రమణ, తుపాకుల అప్పలరాజు, అప్పలస్వామి, వెంపాడ సూరిబాబు, రవ్వ ఈశ్వరరావు, బాయిన మంగరాజు, కరుబోతు శ్రీను, పూసర్ల ఎర్రయ్య, మల్లేటి హరి, తదతరులు పాల్గొన్నారు.

‘టీడీపీని ప్రజలు మరిచిపోయారు’



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, తదితరులు

తగరపువలస : దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు ఎవరు కుప్పిగెంతులు వేసినా పనిచేయవని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జీరుపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర లేదన్నారు. టీడీపీని ప్రజలు ఎప్పుడో మరిచిపోయారన్నారు. గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని 95 శాతం మంది ప్రజలు సంతోషంగా వున్నారన్నారు. ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలో నిర్ధారణకు వచ్చారన్నారు. నీతికి నిలబడని కొందరు నాయకులు పార్టీలు మారినంత మాత్రాన, ఐదేళ్లకోసారి ఓట్ల కోసం హంగామా చేసే టీడీపీని ప్రజలు పట్టించుకోరన్నారు. భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి గెలుపు ఖాయమన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు చిల్ల బాబయ్యరెడ్డి, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, జీరు భరత్‌రెడ్డి మాట్లాడారు.

‘అవినీతిపరుడు గంటా మాకొద్దు’



ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో సూరిబాబు, తదితరులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు బోరవానిపాలెం గ్రామ పెద్ద, టీడీపీ సీనియర్ నాయకుడు బోర సూరిబాబు, ఆయన కుమారుడు జగదీష్, తదితరులు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బోర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో బుధవారం చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి, భూ కబ్జాల్లో ఆరితేరిన అవినీతిపరుడు గంటా లాంటి వారు తమకు వద్దన్నారు. 2014 నుంచి 2019 వరకు భీమిలి నియోజకవర్గంలో భూ కబ్జాలు తప్ప అభివృద్ధి ఏమీ చేయని గంటా శ్రీనివాసరావు మళ్లీ ఇక్కడ పోటీ చేసేందుకు వచ్చాడని... ఇది నచ్చకే వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు చెప్పారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

గంటా చేసిన అభివృద్ధి శూన్యం

- విజినిగిరిపాలేన్ని దత్తత తీసుకుంటానని మోసం చేశారు
- అడవివరాన్ని అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావే
- వైఎస్సార్‌సీపీ 98వ వార్డు నాయకులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, నాయకులు

సింహాచలం: భీమిలి ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన గంటా శ్రీనివాసరావు 98వ వార్డులో చేసిన అభివృద్ధి శూన్యమని వైఎస్సార్‌సీపీ 98వ వార్డు నాయకులు దుయ్యబట్టారు. అడవివరంలోని ఒక ప్రైవేటు కల్యాణమండపంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు మాట్లాడుతూ అడవివరంలోని విజినిగిరిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రజల సమక్షంలో బహిరంగంగా చెప్పి విస్మరించారన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదేళ్లపాటు ప్రజలకు కనిపించని గంటా మళ్లీ ఏం ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నించారు. మరో పక్క తెలుగుదేశంలో ఉన్న నాయకులకే మళ్లీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి వచ్చారని ప్రచారం చేసుకుంటున్న వైనం గంటా శ్రీనివాసరావుదే అన్నారు.

ముత్తంశెట్టి హయాంలోనే అభివృద్ధి

భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు అడవివరంలో చేశారన్నారు. రైతులకు అండగా నిలిచారని చెప్పారు. సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులకు అధికారికంగా అనుమతులు తీసుకొచ్చిన వ్యక్తి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అడవివరం ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకే 2024 ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ప్రజలతోపాటు టీడీపీని, క్యాడర్‌ను పట్టించుకోని వ్యక్తి గంటా అని గుర్తించుకోవాలన్నారు. సమావేశంలో 98వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, అడవివరం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, తెడ్లపు మహేష్, బోర కృష్ణారెడ్డి, ఆర్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు సంగివలస అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఎదురుగా బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. ఈ ప్రాంతంలో తాళ్లవలసకు చెందిన బోని శివబాబు టీ టైమ్ షాపు నిర్వహిస్తున్నాడు. ఉదయం షాపు తెరవడానికి వచ్చి చూడగా షాపు వెనుక మృతదేహం కనిపించింది. మృతుడు ఇటీవల ఈ ప్రాంతంలో భిక్షాటన చేసేవాడని, మతిస్థిమితం లేదని స్థానికులు భీమిలి పోలీసులకు తెలియజేశారు. ఏఎస్ఐ సత్తిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆనందపురం : ఆనందపురం బీసీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ గంట్యాడ సంతోష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పల్లా పైడిరాజు (60) భార్య సింహాచలం, కుమారుడు లక్ష్మణ్‌తో కలిసి జీవిస్తున్నాడు. మద్యానికి బానిసైన పైడిరాజు మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. మంగళవారం రాత్రి నిద్రపోయిన పైడిరాజు... తెల్లవారేసరికి ఇంటి పక్కన సందులోని స్లాబ్ హుక్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎస్ఐ గంట్యాడ సంతోష్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏఎస్ఐ పైడిరాజు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన



లింగన్నపేటలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతిస్తున్న మహిళలు

- మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రజలందరికీ మరింత మేలు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



గెద్దపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం : అభివృద్ధి, సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్ర ప్రజలందరికీ మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కోరాడ, గెద్దపేట, లింగన్నపేట, బుడ్డివలస – అగ్రహారం, బి.ఆర్.తాళ్లవలస, బొత్సపేట గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. పైసా లంచం తీసుకోకుండా పేదలందరికీ పథకాలు మంజూరు చేశారన్నారు. చంద్రబాబును సీఎం చేస్తే సచివాలయ వ్యవస్థను రద్దు చేయడంతోపాటు, వలంటీర్లను తొలగిస్తారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ, సంక్షేమ పథకాల కొనసాగింపునకు సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. సీఎం జగన్ ఎన్నికల్లో గెలిచిన వెంటనే విశాఖను పరిపాలన రాజధానిని చేస్తారని, ఫలితంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలోని భూముల విలువ రెట్టింపు అవుతుందన్నారు. కోరాడ సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.23 కోట్లు, బి.ఆర్.తాళ్లవలస సచివాలయ పరిధిలో రూ.50 కోట్లు వెచ్చించామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖపట్నం ఎంపీగా గెలిపించాలని కోరారు.

ప్రజలకు ‘గంటా’ కనిపించరు

జెడ్పీ వైస్ చైర్మన్, సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు పొరపాటున కూడా ఓటేయకూడదన్నారు. అతన్ని గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు కనిపించరన్నారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావును గెలిపిస్తే నిత్యం ప్రజల మధ్య ఉండి, సమస్యలు పరిష్కరిస్తారన్నారు. వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు జాతీయ రహదారి నుంచి భారీ బైక్ ర్యాలీ, చిడతలు, తీన్‌మార్‌తో ముత్తంశెట్టి శ్రీనివాసరావును గెద్దపేట తీసుకొచ్చారు. మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు. ముందుగా గెద్దపేట రామాలయంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూజలు చేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ కోరాడ మంజు భార్గవి, సర్పంచ్‌లు చందక శ్రీను, పిన్నింటి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు చందక పైడినాయుడు, నాయకులు కోండ్రోతు శ్రీనివాసరావు, మామిడి శివరామకృష్ణ, సిరుగుడి ఆదినారాయణ, మరగడ అప్పారావు, కోన రమణ, జి.వి.కె.కె.వర్మ, ఈర్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గెద్దపేట రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు



గెద్దపేటలో భారీ బైక్ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

వైఎస్సార్ సీపీ గెలుపుతో ఉజ్వల భవిష్యత్

విస్తృతంగా పార్టీ శ్రేణుల ప్రచారం



7వ వార్డులో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న పోతిన శ్రీనివాసరావు, నాయకులు



కల్లివానిపాలెంలో కరపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఆనందపురం : రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసం వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం అన్నారు. మండలంలోని గంభీరం పంచాయతీ కల్లివానిపాలెం, ఆనందపురం గ్రామాల్లో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో సీఎం జగన్ అవినీతి లేని పాలన అందించడం వల్లే ప్రజల జీవితాలు మారాయన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ దండగ అన్న చంద్రబాబునాయుడు... అధికారంలోకి వస్తే వలంటీర్ల వేతనం పెంచుతామనడం సీఎం జగన్ పాలనను మెచ్చుకున్నట్టేనని చెప్పారు. కూటమి నాయకుల మాటలు నమ్మకుండా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అమలు పరిచిన పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచారంలో ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, చందక సూరిబాబు, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, చందక అప్పలస్వామి, మీసాల పైడిరాజు, షిణగం చిన్న రామారావు, పడాల రాము, అప్పలనాయుడు, బంగారునాయుడు, రామ్‌జీ, శంకర్, వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి, బొట్టా రామకృష్ణ, బోయి వెంకటరమణ, ఉప్పాడ సూరిబాబు, ఇల్లిపిల్లి నరిసింగరావు, గుడ్ల రమణ, ఇలిపిల్లి ముసలయ్య, తెడ్లాపు సత్యవేణి, తెడ్లాపు గోవింద్, ఉప్పాడ రామిరెడ్డి, అప్పలరెడ్డి, బంక మహేష్, దల్లి రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు ఆరో వార్డు

పీఎం పాలెం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ ఆరో వార్డు అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందని ఆ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక అన్నారు. బుధవారం సాయంత్రం పీఎం పాలెంలోని సుగర్ కేన్ లే అవుట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం పాలెం, కొమ్మాదిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించి స్థానికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించామన్నారు. టీడీపీ హయాంలో వార్డులో అభివృద్ధి కుంటుపడిందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలన కొనసాగడం కోసం ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలింపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఆరో వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, కె.వరలక్ష్మి, గాదె రోశిరెడ్డి, పోతిన యల్లాజీ, వీవీ నరసింహారావు, వెంకటేశ్వర్లు, మడక ఈశ్వరరావు, గాయత్రీనగర్ అప్పారావు, జామి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన నాయకులకే ఓటెయ్యండి

మధురవాడ: మాటలు చెప్పడం కంటే అభివృద్ధి చేసి చూపించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం జీవీఎంసీ 7వ వార్డు వాంబే కాలనీలో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, జీవీఎంసీ 5వ వార్డు ఆర్‌జీకే కాలనీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీల్లోని నివాసాలకు వెళ్లి గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసిన అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 7వ వార్డులోని వాంబేకాలనీలో సునీల్‌శర్మ కాలనీ హైస్కూలు, యూపీహెచ్‌సీ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, చేకూరి రజని, కె.శ్రీదేవి, నాయిని రాజు, రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగరత్నం, శ్రీను, పోలరాజు, ఎల్లాజీ, నారాయణ, కన్నం మంగమ్మ, జగ్గుపిల్లి సురేష్, రాజు బంగారు ప్రకాష్, బెల్లాపు పాపారావు, పసుపులేటి గోపి, డాక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు. జీవీఎంసీ 5వ వార్డు మారికవలస ఆర్‌జీకే కాలనీ 70వ నంబరు సచివాలయం పరిధిలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు పోతిన సురేష్ కుమార్, జేఎస్ రెడ్డి, ఎస్.బాబ్జి, రుషికేష్, బోయి సుజాత, ప్రసాద్, వారణాసి, శ్రీనివాసరెడ్డి, రమణమ్మ, ముచ్చు రామారావు, ముగడ రమణ తదితరులు పాల్గొన్నారు.



సుగర్‌కేన్ లే అవుట్ కాలనీలో కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక



ఆనందపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆర్‌జీకే కాలనీలో ఓటు అడుగుతున్న పోతిన హనుమంతురావు, నాయకులు

ముస్లింలకు రంజాన్ తోఫా



రంజాన్ తోఫాతో శ్రీరామచంద్రమూర్తి, తదితరులు

భీమునిపట్నం: భీమిలిలోని జామియా మసీద్ వద్ద రంజాన్ పండగ సందర్భంగా స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ముస్లింలకు రంజాన్ తోఫా అందించారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి 20 పేద కుటుంబాలకు రంజాన్ తోఫాతోపాటు నిత్యావసర సరకులు అందించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ తమ వంతు సాయం అందిస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు కె.భానోజీరావు, మసీదు పెద్దలు షేక్ అన్వర్, షేక్ సుభానీ, తాజుద్దీన్, అబ్బుల్ వారిష్, భాషా పాల్గొన్నారు.